## బండారి గంగాధర్ సేవలు అభినందనీయం




**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ సేవలు అభినందనీయం అని డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డిలు అన్నారు. మంగళవారం బండారిగంగాధర్ జన్మదినం సందర్భంగా డీసీసీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంధాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డిలు కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో, డాంగోరియా ఆసుపత్రిలో, హోల్డేజ్ హోంలో, బేతని సంరక్షణ ఆశ్రమంలో బ్రెడ్లు, మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా చాకరిమెట్ల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, బీజీఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, దాడిగ నరేష్, పిల్లి సురేష్, సర్పంచ్ కిషన్‌నాయక్, ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు పరామర్శ

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మాజీ మంత్రి హరీష్‌రావునుజగదేవ్పూర్ మండల పరిధిలోని పలుగుగడ్డ (మాందాపూర్) మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరిరవి, బిఆర్ఎస్ నాయకులు పిట్టల ఆంజయ్య ఆయన నివాసంలో మంగళవారం కలిసి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు చిత్ర పటం వద్ద పుష్పాంజలి ఘటించి నావాళులర్పించారు.

## శాంతి భద్రతల పట్ల ప్రజలు పోలీసులకు సహకరించాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తోట తిరుపతి సూచించారు.నూతన ఎస్ఐగా భాధ్యతలు చేపట్టిన సంధర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భధ్రత నియమాలను పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ద్విచక్ర వాహన దారులు తప్పనిసరి హెల్మెంట్‌ను ధరించాలని యువత మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా పిల్లలు చెరువులు,బావుల వద్దకు ఈతకు వెళ్ళ కూడదని పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని అన్నారు. ఎవరైన అక్రమాలకు పాల్పడుతూ అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే వా రిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో అపరిచి తవ్యక్తలు సంచరిస్తే తక్షనమే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కళ్ళకల్‌లో ఘనంగా ఎన్నికల విజయోత్సవ వేడుకలు

### బిజెపి నాయకుల సంబరాలు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**ఇటీవల పశ్చిమ బెంగాల్,అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామ జాతీయ రహదారి వద్ద బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నాయకులంతా కలిసి మిఠాయిలు పంచుతూ, టపాసులు పేల్చి భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకానికి ఈ విజయమే నిదర్శనమని ధీమా వ్యక్తం చేశారు. మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, అమిత్ షా వ్యూహారచన వల్లనే దేశవ్యాప్తంగా బీజేపీ జైత్రయాత్ర కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ చారి,మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, కాళ్లకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, మండల బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, నాయకులు ఎర్ర కృష్ణ, నర్సుగారి స్వామి, పరుమ్ నరేష్, చెట్టి శ్రీకాంత్, ఊట్ల నాగరాజు, నారం రాజు, రమేష్, కిరణ్ నత్తి బాలరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అబద్దాలు మానుకో హరీష్‌రావు

### 5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులు ఎవరికిచ్చావ్...48 గంటల్లో నిరూపించు..

### బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** నరంలేని నాలుక అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్న హరీష్‌రావు ఇకనైనా అబద్దాలు మానుకోమ్మని బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి హితువు పలికారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన బీరప్ప ప్రథమ వార్షికోత్సవానికి బుస్సాపూర్ వచ్చిన సందర్భంలో మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీష్‌రావు మాట్లాడిన మాటలన్నీ అబద్దాలేనని,బీరప్ప దేవాలయ నిర్మాణానికి 5 లక్షల ఎస్‌డిఎఫ్ నిధులు వరికిచ్చావో 48 గంటల్లో నిరూపించాలన్నారు. బీరప్ప దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మంత్రులు కొండా సురేఖ 5 లక్షలు,మంత్రి వివేక్ 6.5లక్షలు రెండు విడుతలలో ఇచ్చారని,మొదటి విడుతలో గుడి స్లాబ్ వరకు,రెండవ విడుత నిధులతో దేవాలయ నిర్మాణం కాంట్రాక్టర్ కేధారి రోజారాణి పూర్తి చేశారని తెలిపారు. మీరిచ్చిన 5 లక్షల నిధులు ఎవరి పేరున ఇచ్చారో,ఏమి పనులు చేశారో బుస్సాపూర్ గ్రామ ప్రజలకు తెలుపాలన్నారు. నరం లేని నాలుకేనని పోతూ పోతూ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి 12లక్షల సాంక్షన్ ఉంటే 20లక్షలని అబద్దాలు చెప్పి పోతివి హరీష్‌రావు. హనుమాన్ దేవాలయ నిర్మాణాన్ని అడ్డుకున్నది ఎవరో మా గ్రామ ప్రజలందరికీ తెలుసన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజనేయులుగౌడ్,కిషన్‌గౌడ్, కొండల్‌రెడ్డి,ఎర్రం రాములు,మల్లేశం,సురేష్ పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసమే మాతృదేవోభవ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** తల్లులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలే ఒక సదుద్దేశ్యంతోనే మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బుర్ర మురళీగౌడ్ అన్నారు. మంగళవారం పిల్లుట్ల గ్రామంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన సుఆరు 120 మంది గర్భిణీలకు ఆవులరాజిరెడ్డి తన సొంతంగా మాతృదేవోభవ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యపు సమతుల్యత కోసం సరిపోను ఆహారం తీసుకోపోవడంతో అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, మహిళలలో ఎక్కువగా రక్తహీనత సమస్యలు గర్భిణీలు ఎదురుకునే పౌష్టికాహార సమస్యలను అధిగమించాలనే ఉద్దేశ్యంతో న్యూట్రిషన్ కిట్లు అందించాలని నియోజకవర్గంలోని గర్భిణీలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకూడదనే ఇలాంటి కిట్లు అందించాలనే ఆలోచన వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నవీన్‌గుప్తా, లక్ష్మి కాంతరావు, మాధవరెడ్డి, కమల పూల్‌సింగ్, రాఘవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మంగళపర్తి స్వామి, బొమ్మిడాల శంకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఓయు ఎలక్ట్రికల్ విభాగంలో గ్యాదరి బాలరాంకు డాక్టరేట్

### అభినందించిన ఓయు అధ్యాపక బృందం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోదక విద్యార్థి సిద్దిపేటకు చెందిన గ్యాదరి బలరాంకు పిహెచ్‌డి డాక్టరేట్ వరించింది. శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఓయు ఎలక్ట్రికల్ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ కుమార్ పర్యావేక్షణలో బలరాం తన పరిశోదనలు విజయవంతంగా పూర్తి చేశారు. హార్మోనిక్స్ రిడక్షన్ అండ్ బ్యాలెన్స్ ఫేజ్ ట్రాన్సిషన్ ఇన్ హైబ్రిడ్ రెన్యూనబుల్ ఎనర్జీ సోర్సెస్ ఇన్ఎ మైక్రో గ్రీడ్ పవర్ సిస్టమ్స్ అనే అంశంపై సమర్పించిన ప్రతిభావంతమైన పరిశోధన గ్రంథానికి ఓయు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈసందర్భంగా పిహెచ్‌డిసాధించిన గ్యాదరి బలరాంను పలువురు అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఘనంగా అభినందించారు.ఎలక్రీకల్ విభాగంకు చెందిన పిహెచ్‌డి ప్రొపెసర్ సుశీల, బిఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ మంగు. ఇతర ప్రొపెసర్లు ఏసురత్నం, మల్లేశం, విద్యాసాగర్, శీరిష, రమణ తదితరులు బలరాంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బలరాం మరోన్నో ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## పసర పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలో పసర పోలీస్ స్టేషన్ పరిధిలో 6,7,8తేదిలలో క్రీడాకారులు రిజస్టర్ నమోదు చేసుకోవాలని మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11,12,13 నిర్వహించనున్నట్లు పోలీస్ అధికారులు ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు జిల్లా ఎస్పీ సధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచనలతో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆద్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు .ఈ సందర్భంగా తాజుద్దీన్ మాట్లాడుతూ పాటు క్రమ శిక్షణ జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు తమ పేర్లను పసర పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు మరిన్ని వివరాల కోసం సంబంధిత పో లీస్ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు మండల స్థాయిలో .ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయిలో అడే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు యువతను ప్రో కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు పాల్గొనదలచిన జట్లు తమ గ్రామ పోలీసు అధికారుల ను కూడా సంప్రదించవచ్చని సూచించారు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు పసర పోలీస్ స్టేషన్ 8712670086 ఎస్ ఐ తాజుద్దీన్ 8712670085.

## పది ఫ్రయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఇటీవల జరిగిన జరిగిన ఎస్ఎస్‌సి పరీక్షలలో ఫయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 6 నుండి పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి వెల్లడించారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు ప్రత్యేక తరగతులు జరుగుతాయన్నారు. విద్యార్థులకు అల్పాహారం తో పాటు రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తారన్నారు. ఇటీవల ఫయిల్ అయిన విద్యార్థులు అందరూ హాజరయ్యేలా సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులు చూడాలని ఎంఈఓ సూచించారు.

## రాష్ట్ర బాగు కోసం...రేణుకా ఎల్లమ్మ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/గజ్వేల్:**తెలంగాణ రాష్ట్ర బాగు కోసం గ్రామాల్లో పర్యటిస్తుండగా, మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని కాన్యసారం శ్రీ రేణుక ఎల్లమ్మ క్షేతంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆశీస్సులు పొందగా, అర్చకులు తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేసి సత్కరించారు. అయితే గ్రామదేవతల సంపూర్ణ ఆశీస్సుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా గ్రామదేవతలను పూజించడం ఆనవాయితీగా వస్తుందని, తద్వారా గ్రామానికి గ్రామదేవతలు రక్షణగా ఉంటారనే నమ్మకం మన పూర్వీకుల నుండి వస్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామదేవతల ఆశీస్సులతో పాడి పంటలు సంవృద్ధిగా పండుతాయని, పిల్లాపాపలు సంతోషంగా ఉంటారని ప్రజల విశ్వాసమని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో సంసృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. కాగా మొదటగా టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ నేతృత్వంలో నేతలు కల్వకుంట్ల కవితను ఘనంగా సత్కరించారు.

## నేటి నుండి రాముబండ జాతర

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండల పరిధిలోరి జంగంరెడ్డిపల్లి గ్రామ సమీపంలో రాముని బండ జాతర బుధవారం నుండి ప్రారంభమై శుక్రవారం వరకుకొనసాగనుంది. సీతారామలక్ష్మణులు వేలసిన ఈ ప్రాంతంలోని ఆలయం వద్ద ప్రతి ఏట కార్తీకపౌర్ణమి నాడు ప్రారంభమై మూడు రోజుల పాటు ఘనంగా ఈ జాతర కొనసాగనుంది. ఈ జాతరకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. దిన్న దృష్టిలో పెట్టుకోని ఆలయ నిర్వహకులు ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.